Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

బుధవారం
7 ఆగస్టు 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 94
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



## బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి

- బంగ్లాదేశ్ పరిస్థితులపై విదేశాంగ మంత్రి ప్రకటన
- భారత రాయబార కార్యాలయం ద్వారా ఆ దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం
- మైనారిటీల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నాం..
- బంగ్లాదేశ్‌లో విపరీతమైన దోపిడీలతోపాటు అల్లర్లు జరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి
- ఇరు దేశాల మధ్య సరిహద్దు కాపలా దళాలను మరింత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ఆదేశించాం




## న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు

- న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఫైర్..
- కోర్టులు, న్యాయమూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని
- న్యాయవాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుంది
- మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారు
- ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తాం.. దానికి ఒక తేదీని ఇస్తాం
- ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి

# ఒప్పందం స్వచ్ఛమేనా?

- జీవ ఇంధన ప్లాంట్‌పై అగ్రిమెంట్.. అనేక అనుమానాలు
- స్వచ్ఛ్ బయోతో ఒప్పందం అంటూ సీఎంవో ప్రకటన
- దాని చైర్‌వర్సన్ ప్రవీణ్ పరిపాటితో పత్రాల మార్పిడి
- ప్రవీణ్ పరిపాటి పేరు మీద కనిపించని స్వచ్ఛ్ బయో
- అసలు స్వచ్ఛ్ బయో పేరుతో కంపెనీయే కరువు
- రికార్డుల్లో ఉన్నది స్వచ్ఛ్ బయో గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్
- డైరెక్టర్‌గా సీఎం తమ్ముడు జగదీశ్వర్‌రెడ్డి ఎనుముల
- 15 రోజుల కిందే ఏర్పాటు.. షేర్ క్యాపిటల్ 10 లక్షలు
- లేని కంపెనీతో ఒప్పందం జరిగిందా?
- సీఎం తమ్ముడి కంపెనీ పేరు తప్పు రాశారా?
- సీఎంవో వివరణ ఇవ్వాలన్న నెటిజన్లు



**శుభ తెలంగాణహైదరాబాద్**

తెలంగాణలో రూ.వెయ్యి కోట్లతో బయో ఫ్యూయెల్స్ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు 'స్వచ్ఛ్ బయో' అనే కంపెనీ ముందుకొచ్చింది. సోమవారం న్యూయార్క్‌లో జరిగిన చర్చల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో కంపెనీ చైర్మన్ ప్రవీణ్ పరిపాటి ఎంవోయూ కుదుర్చుకున్నారు. మొదటిదశలో దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ప్లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటులో 250 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. స్వచ్ఛ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న సుగనిత్ బయో - మిగతా3లో



## ప్రజాపాలనలో ప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా?

- అలంపూర్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రజల చేతిలో తిరస్కరించినబడిన కాంగ్రెస్ నాయకులను అధికారిక సమావేశాలు, కార్యక్రమాలకు ఎందుకు ఆహ్వానిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్
- రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అవమానించేందుకు ఈ ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాలను ఏమైనా మార్చిందా?

**శుభ తెలంగాణ హైదరాబాద్**

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడితో ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా? అంటూ ప్రశించారు. ఎమ్మెల్యే విజయుడుతో గద్వాల జిల్లా యంత్రాంగం వ్యవహరించిన అనుచిత తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. ప్రజల చేతిలో తిరస్కరించినబడిన కాంగ్రెస్ నాయకులను అధికారిక సమావేశాలు, కార్యక్రమాలకు ఎందుకు ఆహ్వానిస్తున్నారో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజల చేత - మిగతా3లో

## రైతులు ఆందోళన చెందవద్దు

- సాంకేతిక కారణాల వల్లే అలా జరిగింది...
- తుమ్మల నాగేశ్వరరావు
- కొన్ని సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్న మంత్రి
- ఈ పొరపాట్లు సరిచేసి అర్హులనీ రుణవిముక్తి చేస్తామని హామీ
- రుణమాఫీ సరిగ్గా చేయని బీఆర్ఎస్ ఇప్పుడు తమపై విమర్శలు చేయడమేమిటని నిలదీత



**శుభ తెలంగాణ హైదరాబాద్**

రుణమాఫీ కాకపోయినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీ సరిగ్గా జరగలేదనే భావన రైతుల్లో ఉందన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో సరైన పద్ధతిలో రుణమాఫీ జరగలేదని... ఇప్పుడు మాత్రం తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా - మిగతా3లో



## ఎండగట్టండి

- గ్రామాల్లో రైతు రచ్చ బండ పెట్టండి
- సర్కారును నిలదీస్తూ ఆందోళనలు చేయండి
- పార్టీ శ్రేణులకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు

**శుభ తెలంగాణ హైదరాబాద్/న్యూఢిల్లీ**

రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నికల ముందు ఆర్భాటంగా హామీ ఇచ్చిన కాంగ్రెస్.. రుణమాఫీ, రైతుభరోసా అమలులో రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలవుతున్నా ఎందుకు పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమకు రుణమాఫీ కాలేదంటూ పెద్ద సంఖ్యలో రైతులు బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్‌కు ఫోన్ చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ అమలుకు సంబంధించిన ప్రాతిపదికపై కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యంపై గ్రామాల్లో రైతు రచ్చబండ నిర్వహించి - మిగతా3లో

## సభ్యత్వాల రద్దు సాధ్యమేనా

- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ వాయిదా
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్
- వారిపై చర్యలు తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ వాదనలు
- అనర్హత నిర్ణయంపై స్పీకర్‌కు కోర్టులు గడువు నిర్దేశించలేవన్న ఏజీ
- గత ప్రభుత్వ వైఫల్యాలను సభలోనే ఎండగట్టింది
- దీంతో సభలో ప్రతీ చర్చ సందర్భంగా మాటల తూటాలు పేలాయి.
- అరడజను మంది సభ్యత్వాలను రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించారు.

**శుభ తెలంగాణ హైదరాబాద్**

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల కేసు విచారణ రేపటికి వాయిదా పడింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై బీఆర్ఎస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వారిపై చర్యలు తీసుకునేలా శాసన సభ స్పీకర్‌ను ఆదేశించాలని కోరింది. ఈ పిటిషన్‌పై ఈరోజు కోర్టు విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని బీఆర్ఎస్ న్యాయవాది కోర్టును కోరారు. అయితే అనర్హత నిర్ణయంపై స్పీకర్‌కు కోర్టులు గడువును నిర్దేశించలేవని ఏజీ వాదించారు. రేపు బుధవారం నాడు మరిన్ని వాదనలు వినిపిస్తామని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో విచారణ రేపటికి వాయిదా పడింది. తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఇటీవల వాడీ వేడిగా జరిగాయి. ప్రతీరోజు సభలో యుద్ధ వాతావరణమే కనిపించింది. - మిగతా3లో

# బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయి

**న్యూఢిల్లీ, :** పొరుగనున్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జై శంకర్ వెల్లడించారు. ఆ దేశంలో పరిస్థితులు సాధ్యమైనంత త్వరగా సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం ద్వారా ఆ దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు. బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై మంగళవారం రాజ్యసభలో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ ఓ ప్రకటన చేశారు. ఆ దేశంలో మొత్తం 19 వేల మంది భారతీయులు ఉన్నారని తెలిపారు. వారితో ప్రభుత్వం టచ్‌లోనే ఉందని వివరించారు.

**మైనారిటీల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నాం..**

అలాగే ఆ దేశంలోని మైనారిటీల స్థితిగతులను సైతం పర్యవేక్షిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో విపరీతమైన దోపిడీలతోపాటు అల్లర్లు జరుగుతున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సరిహద్దు కాపలా దళాలను మరింత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ఆదేశించామని చెప్పారు. అదీకాక తాత్కాలిక ప్రభుత్వం



ఏర్పాటు చేస్తామని ఆ దేశ ఆర్మీ చీఫ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఎస్ జై శంకర్ గుర్తు చేశారు. మరోవైపు ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో దాదాపు 8 వేల మంది భారతీయ విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చిన విషయం విధితమే.

**వరుస ఆందోళనలు.. చివరకు..**

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపట్టాలంటూ విద్యార్థులు ఇటీవల ఆందోళన బాట పట్టారు. దీంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఆందోళనలో వందల మంది మరణించారు. వేలాది మంది గాయపడ్డారు. అయితే ప్రధాని పదవికి రాజీనామా చేయాలని షేక్ హసీనాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు మిన్నంటాయి. దీంతో ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె భారత్ చేరుకున్నారు. పొరుగునున్న బంగ్లాదేశ్‌లో చోటు చేసుకున్న ఈ పరిణామాలపై మంగళవారం కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యారు. ఈ సమావేశం అనంతరం మంత్రి జై శంకర్ రాజ్యసభలో పై విధంగా ప్రకటన చేశారు.

**వేగంగా మారుతున్న పరిణామాలు..**

ఇంకోవైపు బంగ్లాదేశ్‌లో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ప్రభుత్వాన్ని రద్దు చేసి.. కొత్తగా మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు చర్యలు ఊపందుకున్నాయి. మరికొద్ది రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. ఈ ప్రభుత్వానికి ప్రధాన సలహాదారునిగా నోబుల్ అవార్డ్ గ్రహీత ప్రొ. యూనస్ వ్యవహరించనున్నారు.

# న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు

**ఢిల్లీ:** న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీంకోర్టు న్యాయవాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయమూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయవాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్క రోజు తమ స్థానంలో కూర్చుంటే.. మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపోతారని సీజేఐ వ్యాఖ్యానించారు. ముంబై చెంబుర్ కాలేజీలో విద్యార్థినిలు బురఖా, హిజాబ్ రద్దు చేసిన వ్యవహారంపై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారని... కానీ న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తామని.. దానికి ఒక తేదీని ఇస్తామన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి కానీ న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు అని జస్టిస్



చంద్రచూడ్ తెలిపారు. ముంబైకి చెందిన చెంబూర్ కళాశాల తన ప్రాంగణంలో హిజాబ్, బుర్కా, నఖాబ్‌లపై నిషేధం విధించింది. దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. న్యాయమూర్తులు ఏఎస్ చందూర్కర్, రాజేష్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కళాశాల తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని తెలిపారు. విద్యార్థులు హిజాబ్, నఖాబ్, బుర్కా, స్టోల్స్, క్యాప్‌లు, బ్యాడ్జీలు ధరించరాదని డ్రస్ కోడ్ విధిస్తూ చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్‌జీ ఆచార్య, డీకే మరాఠే ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ విద్యార్థులు ఈ నెల ప్రారంభంలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. తమ మతాచారాలను పాటించడం తమ ప్రాథమిక హక్కు అని కానీ చెంబూర్ ట్రాంబే కాలేజ్ నిర్ణయం దీనికి విరుద్ధమని పిటిషనర్లు పేర్కొన్నారు. నఖాబ్, బుర్కా, హిజాబ్‌లపై ఉన్న పరిమితిని ఉపసంహరించుకోవాలని వారు మొదట కళాశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్‌ను అభ్యర్థించారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం వివక్ష లేకుండా పౌరులందరికీ విద్యను అందించాలనే స్ఫూర్తిని పెంపొందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. బాంబే హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## బంగ్లాదేశ్‌లో దారుణం...




బంగ్లాదేశ్‌లో విధ్వంసం కొనసాగుతోంది. తాజాగా జషోర్ జిల్లాలో ఓ హోటల్‌కు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో 24 మంది సజీవ దహనమైనట్లుగా తెలుస్తోంది. మృతి చెందిన వారిలో ఒకరు ఇండోనేషియా పౌరుడు ఉన్నాడని లోకల్ మీడియా చెబుతోంది. ఆందోళనకారులు నిప్పు పెట్టిన జబీర్ ఇంటర్నేషనల్ హోటల్ అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కు చెందినది. 21 రోజులుగా విద్యార్థి సంఘాల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు వందలాది మంది మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మరణాల సంఖ్య 440కి చేరుకుంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సైన్యం తీవ్రంగా కృషి చేస్తోంది. షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వీడిన కొన్ని గంటల్లోనే 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది.

# బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్రానికి రాహుల్ ముచ్చటగా మూడు ప్రశ్నలు

**ఢిల్లీ:** బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి నిన్న ఇండియాకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నేడు అఖిలపక్ష సమావేశం జరిగింది. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలు, దాని ప్రభావం భారత్ పై పడే అవకాశం ఉందన్న నేపథ్యంలో ఈ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ.. విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌ను మూడు కీలక ప్రశ్నలు అడిగారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడిపై దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం అనుసరించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమిటని జై శంకర్‌ని రాహుల్ అడిగారు. ప్రస్తుత బంగ్లాదేశ్ పరిణామాలను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని.. వీలైనంత త్వరగా ఏదో ఒక స్టెప్ తీసుకుంటామని జై శంకర్ తెలిపారు.

ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం వెనుక విదేశీ శక్తుల ప్రమేయం కానీ.. ముఖ్యంగా పాకిస్థాన్ ప్రమేయం ఏమైనా ఉందా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ప్రస్తుతం ఆ కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోందని జై శంకర్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక ఘటనలను ప్రతిబింబించేలా పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు నిత్యం తన సోషల్ మీడియాలో పిక్స్ పెడుతున్నారని కూడా ప్రభుత్వం చెప్పినట్టు సమాచారం. బంగ్లాదేశ్‌లో నాటకీయ పరిణామాలను కేంద్రం ముందే ఊహించిందా? అని కూడా రాహుల్ ప్రశ్నించారు. దీనికి విదేశాంగ మంత్రి సమాధానమిస్తూ.. పరిస్థితిని భారత్ పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ సంక్షోభాన్ని



పరిష్కరించడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. సమావేశం తరువాత, విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపక్షాల ఏకగ్రీవ మద్దతును అభినందిస్తూ ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల గురించి ఈరోజు పార్లమెంట్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో క్లుప్తంగా చెప్పానని.. దీనిని ఏకగ్రీవంగా అందించిన మద్దతును అభినందిస్తున్నానని తెలిపారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను ఈరోజు పార్లమెంట్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో జై శంకర్ వివరించారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సమావేశంలో బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో అది ఈ స్థాయికి ఎలా చేరుకుందనే విషయాలను అన్ని పార్టీల ఎంపీలకు కేంద్రం వివరించింది. బంగ్లాదేశ్ పరిస్థితిని గురించి.. ఆమె నివాసాన్ని నిరసనకారులు ముట్టడించడంతో హసీనా భారతదేశానికి ఎలా వచ్చారనే విషయాలను సైతం జై శంకర్ వివరించారు.

# హసీనాకు ఇండియా స్పెషల్ ప్రొటెక్షన్.. రఫెల్‌తో బందోబస్తు

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ఆ దేశ ప్రధాని హసీనా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తడంతో ప్రధాని పదవికి హసీనా సోమవారం రాజీనామా చేశారు. అనంతరం ఇక అక్కడే ఉండటం ఏమాత్రం క్షేమం కాదని.. ఆమె బంగ్లాదేశ్ నుంచి ఢిల్లీ శివార్లలోని హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల కారణంగా చిక్కుల్లో పడిన ఆ దేశ ప్రధాని.. లండన్ వెళ్లాలనే ప్రణాళికలో భాగంగా భారత్‌కు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆమెకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన సైనిక రవాణా విమానంలో సోమవారం సాయంత్రం ఘజియాబాద్‌లోని హిండన్ వద్ద దిగారు. మరోవైపు షేక్ హసీనా భారత్‌కు వస్తున్నారని తెలుసుకున్న మన భద్రతా దళాలు గగనతలంపై నిఘా వేశాయి. హసీనా విమానం భారత్‌లోకి సురక్షితంగా ప్రవేశించేలా చూడాలని డిసైడ్ అయ్యాయి. షేక్ హసీనా ఆశ్రయం కోరుతూ భారతదేశం వైపు వస్తున్నారన్న విషయాన్ని భారత భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టాయి. దీంతో ఆ



విమానానికి రక్షణ కల్పించేందుకు భారత వైమానిక దళానికి చెందిన రాడార్లు గగనతలాన్ని పూర్తిగా పర్యవేక్షించాయి. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఐఏఎఫ్ రాడార్‌లు భారతదేశం వైపు వస్తున్న హసీనా విమానాన్ని గుర్తించాయి. ఆ వెంటనే భారత గగనతలంలోకి బంగ్లాదేశ్ ఎయిర్ ఫోర్స్ విమానాలను అధికారులు అనుమతించారు. హసీనా రక్షణ కోసం ఐఏఎఫ్ రెండు రాఫెల్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపింది. హసీనా ప్రయాణిస్తున్న విమానానికి బిహార్, ఝార?ండ్ మీదుగా అవి రక్షణ కల్పించాయి. హసీనా విమానం భారత్‌కు వస్తున్న తరుణంలో ఐఏఎఫ్, ఆర్మీ చీఫ్‌లు వీఆర్ చౌదరి, జనరల్ ఉపేంద్ర ద్వివేదిలు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. అదే సమయంలో భద్రతాదళాలకు చెందిన ఉన్నతాధికారులతో పాటు నిఘా విభాగాధిపతులు, జనరల్ ద్వివేది, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జాన్సన్ ఫిలిప్ మాథ్యూ కలిసి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హసీనా విమానం ఘజియాబాద్‌లోని హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకోగానే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీనియర్ అధికారులతో కలిసి ఆమెకు ఆహ్వానం పలికారు. భారత అధికారులతో సమావేశం అనంతరం హసీనాను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలిసింది. ఆమె ఇక్కడి నుంచి యూకేకి వెళ్లే అవకాశం ఉన్నట్టు సమాచారం.

## బంగ్లాదేశ్ పరిస్థితి ప్రతి నియంతకు ఒక గుణపాఠం

బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితి కేవలం బంగ్లాదేశ్‌కు మాత్రమే కాదని, ప్రతి నియంతకు ఒక గుణపాఠమని ఆయన వ్యాఖ్యానించారు. నియంతృత్వం ఎప్పటికైనా అసంతృప్త జ్వాలలు సెగలుగక్కడానికి కారణమవుతుందని అన్నారు.

ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్రమైన అనిశ్చితి నెలకొన్నదని, వారి ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నదని, ఆ దేశంలో అంతర్గత పరిస్థితి కూడా అంత బాగా లేదని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. అందుకే అక్కడ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా విద్యార్థులు లేవనెత్తిన ఆందోళనలను అణచివేయడం అక్కడి సైన్యానికి గానీ, ఇంకెవరికీ గానీ సాధ్యం కాలేదని తెలిపారు.

## తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు : భగవంత్ మాన్

మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హోషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.



కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచుకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీనామా చేసి అరగంటలోనే పారిపోయారని చెప్పారు. ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు మేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

## బీజేపీ, జేడీయూ నేతల నిర్వాకం బయటపెట్టాం




కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో బీజేపీ, జేడీయూ నేతలే లక్ష్యంగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. హెచ్‌డీ కుమారస్వామి, బీఎస్ యడియూరప్ప సహా విపక్ష నేతలు గతంలో చేసిన ప్రకటనల వీడియోను ప్రదర్శించారు. తాము రాజకీయ కోణంలోనే ఇలా చేస్తున్నామని కాషాయ నేతలు అనుకోవచ్చని కానీ అది వాస్తవం కాదన్నారు. వారు ఏం మాట్లాడారనేదే తాము చూపామని చెప్పారు. ప్రధాని మోదీ కేవలం అయిదు నిమిషాల్లోనే మేకేదాటు ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చేలా చూస్తానని కుమారస్వామి చెప్పిన విషయాన్ని డీకే శివకుమార్ గుర్తుచేశారు. కుమారస్వామి గురించి యడియూరప్ప ఏం మాట్లాడారు, బీజేపీ, ప్రధానమంత్రిని ఉద్దేశించి కుమారస్వామి ఏం మాట్లాడారనేది తాను చూపాలని అనుకున్నానని చెప్పారు. కాగా, కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ–జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.

## వారిది పాదయాత్ర కాదు పశ్చాత్తాప యాత్ర బీజేపీ యాత్రపై కర్నాటక మంత్రి సెటైర్లు




కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ–జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు. ఇక ముడా, వాల్మీకి కుంభకోణాల్లో కర్నాటక సీఎం హస్తముందని, ఈ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిన సీఎం సిద్ధరామయ్య తక్షణమే పదవికి రాజీనామా చేయాలని పాదయాత్రలో పాల్గొన్న బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అవినీతికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు చేపట్టిన బెంగళూరు–మైసూర్ పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగనుంది. నాలుగో రోజు పాదయాత్రలో కేంద్ర మంత్రి, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి, ఆయన కుమారుడు, పార్టీ యువనేత నిఖిల్ కుమారస్వామి, కర్నాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆర్ అశోక తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పందం 'స్వచ్ఛ'మేనా?

-మొదటిపేజీ తరువాయి

రెన్యువబుల్స్ కంపెనీ బయోమాస్, సెల్యులోజ్ నుంచి జీవ ఇంధనాలు, జీవ రసాయనాలను ఉత్పత్తి చేసే పేటెంట్ పొందటంతోపాటు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసింది.



**లేని కంపెనీతో ఒప్పందమా?**

'స్వచ్ఛ్ బయో' కంపెనీతో ఒప్పందంపై అనుమానాలు వ్యక్తంచేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. స్వచ్ఛ్ బయో అనే కంపెనీకి సంబంధించిన వెబ్‌సైట్ గానీ, సోషల్ మీడియా ఖాతాగానీ లేకపోవడంతో పులువురు అనుమానాలు వ్యక్తం చేశారు. స్వచ్ఛ్ బయో పేరుతో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో ఎటువంటి సంస్థ నమోదు కాలేదని, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖలో కూడా దీని వివరాలు లభ్యం కాలేదని అంటున్నారు. కంపెనీస్ చెక్ వెబ్‌సైట్‌లో వెతికినా దాని జాడ కానరాలేదని వాపోతున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో స్వచ్ఛ్ బయో చైర్మన్‌గా ప్రవీణ్ పరిపాటి అని పేర్కొనగా.. అసలు ఆయన పేరుతో ఆ కంపెనీ లేకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ స్వచ్ఛ్ బయోకు దాదాపు దగ్గరగా 'స్వచ్ఛ్ బయోగ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో ఓ కంపెనీ ఉన్నట్టు గుర్తించారు. ఈ కంపెనీని 2024 జూలై 21న హైదరాబాద్ కేంద్రంగా రిజిస్టర్ చేశారని అంటున్నారు. ఈ కంపెనీకి సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్వర్‌రెడ్డి, వేదపల్లి శివానందరెడ్డి డైరెక్టర్లుగా ఉన్నట్టు తెలిపారు. దీని షేర్ క్యాపిటల్ రూ.10 లక్షలుగా వెల్లడించారు. కంపెనీల పేర్లు దగ్గరగా ఉండటం కాకతాలీయమా లేక? ఏదైనా మతలబు ఉన్నదా అన్న అనుమానాలు వ్యక్తం చేశారు. మరోవైపు సీఎం సమక్షంలో కంపెనీ చైర్మన్‌గా పేర్కొన్న 'ప్రవీణ్ పరిపాటి' అమెరికాకు చెందిన శాస్త్రవేత్త అని, ఆయన 'సుజెయింట్' అనే బయోటెక్నాలజీ కంపెనీకి చెందినవారని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛ్ బయో కంపెనీ, స్వచ్ఛ్ బయోగ్రీన్ కంపెనీ ఒక్కటేనా? దానికి చైర్మన్ ప్రవీణ్ పరిపాటియేనా? అని అనుమానిస్తున్నారు. కేవలం 15 రోజుల కిందట ప్రారంభమైన కంపెనీ రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి ఎలా పెట్టగలదని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ముఖ్యమం త్రి కార్యాలయం వివరణ ఇవ్వాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

**తెలంగాణలో అపార అవకాశాలు**

న్యూయార్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వరింగ్ లంచ్ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగా ల్లో పేరొందిన కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని చెప్పారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు. అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని చెప్పారు.

**మీ జీవితం స్ఫూర్తిదాయకం**

న్యూయార్‌లోని భారత అంధుల క్రికెట్ జట్టు (బాలుర)ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అమెరికా పర్యటనలో ఉన్న జట్టు సభ్యులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ జట్టును కలుసుకునే అవకాశం రావటం ఎంతో అమూల్యంగా భావిస్తున్నానని.. ఈ టీమ్ ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఎన్ని అడ్డంకులున్నా ఎదిరించి నిలబడాలనే మానసిక స్థైర్యాన్ని వాళ్ల నుంచి నేర్చుకోవాలని సూచించారు. హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

**హైదరాబాద్‌లో ట్రైజిన్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్**

హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్ నెలకొల్పేందుకు ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆ కంపెనీ ప్రతినిధులు అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు బృందం తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్‌పై చర్చలు జరిపారు. మరో ఆరు నెలల్లో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్టు ఆ కంపెనీ ప్రకటించింది. రాబోయే మూడేండ్లలో వెయ్యికిపైగా ఉద్యోగాలను కల్పించనున్నట్టు తెలిపింది. డాటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ ఈ సంస్థ అందిస్తున్నది. సుమారు రూ.1350 కోట్ల ఆదాయం కలిగిన ఈ కంపెనీలో 2500 మంది ఉద్యోగులుండగా వారిలో వెయ్యి మంది భారత్‌లో, సుమారు వంద మంది హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు.

**ఆర్సీసీఎం విస్తరణ**

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసీఎం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించేందుకు అంగీకరించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి బృం దంతో ఆ కంపెనీ సీఈవో గౌరవ్ సూరి భే టీ అయ్యారు. ఆర్సీసీయం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆ సంస్థ అమెరికా వెలుపల కంపెనీ పెట్టడం ఇదే మొదటిసారి. ప్రపంచవ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేండ్లలో హైదరాబాద్‌లో 500 మంది సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది.

# సభ్యత్వాల రద్దు సాధ్యమేనా

-మొదటిపేజీ తరువాయి

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు రాకపోయినా.. ఆ పార్టీ తరఫున కేటీఆర్, హరీశ్‌రావు అధికార పక్షాన్ని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించారు. ఇక అధికార పార్టీ కూడా ఆ ఇద్దరితోపాటు కేసీఆర్‌ను టార్గెట్‌గా చేసుకుని దీటుగా వ్యవహరించింది. గత ప్రభుత్వ వైఫల్యాలను సభలోనే ఎండగట్టింది. దీంతో సభలో ప్రతీ చర్చ సందర్భంగా మాటల తూటాలు పేలాయి. ఇక చివరి రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సభలో మాట్లాడిన భాష, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు రచ్చకు దారితీశాయి. ఇదిలా ఉంటే.. సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తరచూ పోడియం వద్దకు వెళ్లి అడ్డుకోవడం, నిరసన తెలుపడం అధికార పక్షానికి చికాకు తెప్పించింది. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సభలో కొందరు బీఆర్ఎస్ లీడర్లు సభా నిబంధనలను ఉల్లంఘించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అరడజను మంది సభ్యత్వాలను రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ కామెంట్ గులాబీ లీడర్లలో గుబులు పెట్టిస్తోంది. సీఎం టార్గెట్ చేసిన ఆ అరడను మంది ఎమ్మెల్యేలు ఎవరు.. ఎవరెవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు.. పదే పదే పోడియం వద్దకు వెళ్లి, విమర్శలను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఎవరు? అన్న చర్చ ఇటు బీఆర్ఎస్‌లో.. అటు తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోంది. విపక్ష సభ్యులను భయపెట్టేందుకే సీఎం అలా మాట్లాడారా? లేక నిజంగానే ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేస్తారా? అన్న ఉత్కంఠ నెలకొంది.సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సభ్యత్వాలను రద్దు చేయాలని స్పీకర్ భావిస్తే, ముందుగా సభ్యత్వ రద్దు వేటు పడేది ఎవరిపై..! ఆ ఆరుగురు ఎవరు? కసరత్తు ఏ విధంగా ఉంటుందనే చర్చ గులాబీ లీడర్లలో మొదలైంది. మరోవైపు సభ్యరత్వం రద్దు తర్వాత ఎలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు సరైన ఆధారాలు చేతికి వచ్చిన తర్వాత సమయం, సందర్భం చూసుకుని వేటు వేయాలని అధికార కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి అసెంబ్లీలో (2014?18) నాటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలను అప్పటి స్పీకర్ మధుసూదన చారి రద్దు చేశారు. ఇదే విషయాన్ని ఇటీవల సీఎం రేవంత్ ప్రస్తావించారు. గతంలో ఉన్న సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని రూల్స్‌ను అతిక్రమించిన




ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేయాలని సీఎం ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సూచించారు. గతంలో రద్దు జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం కూడా ఆ అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది డిసెంబర్‌లో 6 రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా 9 రోజులపాటు సెషన్స్ నడిచింది. ఈ రెండు సమావేశాల్లోనూ కొందరు బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తనపై విమర్శలున్నాయి. సభా నియమాలను ఉల్లంఘిస్తూ పదే పదే పోడియం వద్దకు వెళ్లి నిరసనలు తెలపడం, సమయం వృథా చేయడం, అరుపులు, కేకలతో సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా నిర్వహించిన బడ్జెట్ సమావేశాల్లోనూ సదరు ఎమ్మెల్యేల తీరు అదే విధంగా ఉన్నట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ జాబితాలో కొత్తగా ఎన్నికైన ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు కొందరు సీనియర్ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే..సభలో విపక్ష ఎమ్మెల్యేల ప్రవర్తనపై పూర్తి ఆధారాలు సేకరించే పనిలో అధికార పార్టీ ఉంది. ఏయే రోజుల్లో ఎవరు ఎలా వ్యవహరించారు? ఏ విధమైన భాష వాడారు? అనే సాక్ష్యాలను సేకరిస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి సభా కార్యక్రమాలు సాగుతున్నంత సేపు లైవ్ టెలికాస్టింగ్ సహజంగా ఉంటుంది. నిరసనలు, స్లోగన్స్, పోడియం ముట్టడించిన దృశ్యాలు మాత్రం లైవ్‌లోకి వెళ్లకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ పోడియం వద్దకు వచ్చే ప్రతి ఎమ్మెల్యే కదలికలనూ చిత్రీకరించేందుకు ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఆ కెమెరాల్లో రికార్డయిన విజువల్స్‌ను ప్రస్తుతం సేకరిస్తున్నట్టు తెలిసింది. సభలో ఉపయోగించిన పరుష పదాలు సైతం కెమెరాల్లో రికార్డు అయినట్టు సమాచారం. వాటన్నింటినీ సమయం, సందర్భం ప్రకారం బహిర్గతం చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.కొందరు ఎమ్మెల్యేలు సభలో ప్రవర్తిస్తున్న తీరుపై బీఆర్ఎస్ పక్షం నుంచే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సభా సంప్రదాయాలను ఉల్లంఘించొద్దని పదేపదే సూచించినా కొందరు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. దూకుడుగా ప్రవర్తిస్తున్న కొత్త ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయాల్సిన మాజీ మంత్రులు మౌనంగా ఉంటున్నారు. కొన్ని సార్లు సదరు ఎమ్మెల్యేలను ఎంకరేజ్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే కొత్త ఎమ్మెల్యేలు సభలో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని టాక్ ఉంది.

## నాగార్జునసాగర్‌కు భారీగా వరద..

## 22 గేట్లను ఎత్తిన అధికారులు



ఎగువ నుంచి నాగార్జున సాగర్ జలాశయానికి వరద కొనసాగుతున్నది. దీంతో అధికారులు 22 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 985.30 అడుగులు ఉన్నది. పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నిల్వ 298.30 టీఎంసీలు ఉన్నది. ప్రస్తుతం జలాశయానికి 3,74,649 క్యూసెక్కులు ఉండగా.. అవుట్ ఫ్లో 3,54,684 క్యూసెక్కులుగా ఉన్నది. మరో వైపు ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి సైతం వరద కొనసాగుతున్నది. దీంతో పదిగేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. డ్యామ్ గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులకు.. ప్రస్తుతం 883 అడుగుల మేర నీరు చేసింది. ప్రస్తుతం డ్యామ్‌లో 204.35 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నది. కుడి, ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

## ఎండగట్టండి

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. రచ్చబండ తర్వాత సర్కారును నిలదీస్తూ ఆందోళనలు నిర్వహించాలని చెప్పారు. ఈ నెల 15న ప్రధాని మోదీ 11వసారి ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారని, ఆ రోజున ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశానికి కిషన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి 8 మంది ఎమ్మెల్యేల్లో సూర్యనారాయణ గుప్తా మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని, పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 8,9 తేదీల్లో ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. 14వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగాలో భాగంగా పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి, పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

**క్రిమినల్ చట్టాల్లో మరింత పారదర్శకత: బండి**

కొత్త క్రిమినల్ చట్టాలు పోలీసులు మరింత పారదర్శకంగా, జవాబుదారీగా పనిచేసేందుకు వీలు కల్పిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. అరెస్టయిన వ్యక్తుల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి పోలీసు స్టేషన్‌లో ఏఎసఐ స్థాయి వ్యక్తి ఉంటారని, జిల్లా బయట ఎవరినైనా అరెస్టు చేస్తే ఆ సమాచారం కూడా సంబంధిత పోలీసు అధికారికి చేరుతుందని మంగళవారం ఆయన లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. మానవ రవాణా విషయంలో భారతీయ న్యాయ సంహితలో కట్టుదిట్టమైన సెక్షన్లు చేర్చామని, ముఖ్యంగా స్త్రీలు, పిల్లల విషయంలో ఐదేళ్ల నుంచి యావజ్జీవ శిక్ష వరకు కఠిన శిక్షలుంటాయని తెలిపారు.

**గవర్నర్‌ను కలిసిన మహిళా మోర్చా**

రాష్ట్రంలో మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆరోపించారు. మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెరుగుతున్నా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇలాంటి ఘటనలను నియంత్రించేందుకు జోక్యం చేసుకోవాలని ఆమె గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శిల్పారెడ్డి బృందం.. ఆయనకు వినతి పత్రం అందజేసింది.

## ప్రజాపాలనలో ప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా?

-మొదటిపేజీ తరువాయి



ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అవమానించేందుకు ఈ ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాలను ఏమైనా మార్చిందా? అంటూ ప్రశ్నించారు. అయితే, రాజోలి మండలంలోని తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే విజయుడు స్విచ్చాన్ చేసి నీటిని విడుదల చేశారు. పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఆర్డీఎస్ కాలువ వద్దకు చేరుకున్నారు. మోటార్లు ఆన్‌చేసి మూడుగంటలైనా నీరు రాలేదు. అయితే, తుమ్మిళ్ల నుంచి విజయుడు వెళ్లి కొద్దిసేపటికే కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కార్యకర్తలతో కలిసి పంప్‌లను ఆఫ్ చేశారు. దీంతో ఆర్డీఎస్ కాలువకు నీరు నిలిచిందని తెలుసుకున్న విజయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రైతులతో కలిసి తుమ్మిళ్లకు లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ఆయన రోడ్డుపై భైఠాయించారు. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో తరలించారు.

## రైతులు ఆందోళన చెందవద్దు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ ఈ అంశంలో ముందుకు వెళుతున్నామన్నారు. ప్రతిపక్ష నేతలు తమపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పాస్ బుక్ లేకపోయినా... తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నామన్నారు. రుణాలు మాఫీ కాకపోయినా ఎవరికీ ఆందోళన వద్దన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. ఈ పొరపాట్లు సరిచేసి అర్హులందరినీ రుణవిముక్తుల్ని చేస్తామన్నారు. ఆగస్ట్ 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి వైరాలో ప్రారంభిస్తారన్నారు.

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ



తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

# కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటన

(కాప్రా/శుభ తెలంగాణ) కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్‌లోని కాలనీలలో పర్యటించి పలు కార్యక్రమాలను నిర్వహించారు.వళువర్ నగర్‌లో డెంగ్యూ వ్యాధిపై,దోమలు,కుక్కల బెడద మరియు వ్యాక్సినేషన్ పై కాలనీవాసులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్తో పాటు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి,ఫాగ్గింగ్ ఏఈ రమేష్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,జవాన్లు మరియు ఎస్ఎఫ్ఏ లు పాల్గొన్నారు.అనంతరం షిరిడి నగర్ కాలనీలో "స్వచ్ఛదనం-పచ్చదనం"కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, కాలనీవాసులకు మొక్కల పంపిణీ చేసి ప్రతీ ఒక్కరు మొక్కలు నాటవలసినదిగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కోరారు.ఈ కార్యక్రమంలో యుబీడి జి అజయ్ కుమార్,షిరిడి నగర్ కాలనీ అధ్యక్షులు రిజ్వాన్ ఖాన్,కాలనీవాసులు సత్తిరెడ్డి, చెన్నారెడ్డి,పాలసత్తయ్య,నిఖిల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి,కాలనీ మహిళలు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిగూడా స్మశాన వాటికలో వెయిటింగ్ హాల్,బాత్రూములు, బర్నింగ్ ప్లాట్‌ఫారం, అంతర్గత సిసి రోడ్లు,సెక్యూరిటీ రూమ్ మరియు సుందరీకరణ పనులను చేయాలని జిహెచ్ఎంసి ఏఈ అభిషేక్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడా వాసులు,కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు,కొబ్బనూరి నాగరాజ్, పూర్ణ యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే సింధూర్ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల పనులను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ అభిషేక్,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ రోహిత్,కాలనీవాసులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# ధర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ... అయినా ముగ్గురు మౌనం

హైదరాబాద్, శుభ తెలంగాణ : ఉమ్మడి రాష్ట్రంలోనూ మంత్రులుగా పనిచేసిన అనుభవం వారిది. రాష్ట్రంలో అన్ని విషయాలపై సమగ్ర అవగాహన ఉన్న నేతలు. కానీ ఎందుకో ఇప్పుడు ఎక్కువగా మౌనాన్నే ఆశ్రయిస్తున్నారు. మరీ ముఖ్యంగా అసెంబ్లీలో కొందరు సీనియర్ తీరును చూసి కాంగ్రెస్ కార్యకర్తలే ఆశ్చర్యపోతున్నారు. వాగ్ధాటిలో తిరుగులేని నేతలు? ఇలా మౌనమునుల్లా మారిపోయేరేంటి? అని చర్చించుకుం టున్నారు. ఎమ్మెల్యేలు సైతం మంత్రుల వ్యవహారశైలిపై పెదవి విరుస్తున్నారు. అసలు సీనియర్ మంత్రులకు ఏమైంది? రాజకీయంగా అలసిపోయారా?కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ఆ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. పాలిటిక్స్‌లో 30 ఇయర్స్ అనుభవం ఉన్న నేతలు?. అసెంబ్లీలో అనుసరించిన విధానంపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్షం ధాటిగా దాడి చేసినా, కొందరు మంత్రులు నిమ్మకు నీరెత్తనట్లు ప్రవర్తించడం విమర్శలకు దారి తీస్తోందంటున్నారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో విరుచుకుపడితే? అధికార పక్షం పెద్దగా స్పందన కనిపించ లేదన్న వాదన వినిపిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్షాల దాడిని తిప్పికొట్టడానికి అనుభవం ఉన్న సభ్యులు లేకపోవడమే కారణమా? అంటీ అదీకాదనే వాదన ఉంది. ఎందుకంటే ప్రస్తుత అసెంబ్లీలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేల్లో సుదీర్ఘ అనుభవం ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. 11 మంది మంత్రుల్లో అంతా సీనియర్లే అయినా? ప్రతిపక్షాల దాడిని అడ్డుకోలేకపోయారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మెజార్టీ మంత్రుల్లో కొందరు సమైక్య రాష్ట్రంలోనూ అమాత్య పదవులను అనుభవించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పనిచేసిన దామోదర రాజనర్సింహ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు ప్రస్తుతం ప్రభుత్వంలో కీలకంగా ఉన్నారు. కానీ, వీరిలో ఒకరిద్దరు తప్ప మిగిలిన



వారు ప్రతిపక్ష దాడిని ఎదుర్కోవడంలో అనుభవానికి తగ్గట్టు వ్యవహరించలేదని విమర్శలు ఎదుర్కొంటున్నారు.బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తే? మంత్రుల నుంచి పెద్దగా స్పందన కనిపించలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పెదవి విరుస్తున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ వారి శాఖలుపై చర్చ జరిగిన సందర్భాల్లో తప్ప, ఇంకెప్పుడూ మాట్లాడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిప్యూటీ సీఎం భట్టి విర్కమార్క సైతం ఆర్థిక, విద్యుత్ శాఖలపై చర్చ సందర్భంగానే స్పందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో లేని సమయంలో తప్పదన్నట్లు రెస్పాండ్ అవుతున్నారు భట్టి. మరోవైపు శ్రీధర్ బాబు శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు కాబట్టి సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటున్న సమయంలో తప్పదు కాబట్టి స్పందిస్తున్నారని, అది కూడా చాలా పరిమిత స్థాయిలోనే మాట్లాడుతున్నారన్న వాదన వినిపిస్తోంది.ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తప్ప.. మిగతా సీనియర్ మంత్రులు ఎవరూ స్థాయికి తగ్గట్టు విపక్షాన్ని ఎదుర్కోలేకపోయారనే చర్చ జరుగుతోంది. దీంతో సీనియర్లు ఇలా మౌనాన్ని ఆశ్రయించడం వెనుక కారణం ఏమైనా ఉందా? అని ఆరా తీస్తున్నారు. తమకు సంబంధం లేని విషయాల్లో కలగజేసుకుని అనవసరంగా బీఆర్ఎస్‌కు టార్గెట్ కావడం ఎందుకని చాలా మంది మంత్రులు సైలెంట్‌గా ఉంటున్నారని కొందరు చెబుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్న దూరం కూడా సీనియర్ మంత్రుల మౌనానికి కారణమన్న టాక్ కూడా ఒకటుంది. ఏది ఏమైనా మంత్రుల మౌనాన్ని అదునుగా తీసుకుని బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై దాడి ఎక్కువ చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా

# తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలి...

వికారాబాద్, శుభ తెలంగాణ : రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. మంగళ వారము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పూడూర్ మండలం మీర్జా పూర్ గ్రామం "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల,సోమన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన "స్వచదనం-పచ్చదనం" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం ,వాతావరణ సమతుల్యానికై మొక్కలు నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే



రోగాలు దరి చేరవని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛదనం,- పచ్చదనం" 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు . ప్రతి క్లాసు రూమ్ లో ఫ్యాన్స్ , లైట్స్ ఉండేలా చూడాలని, టై లెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం లో మిషన్ బగీరత ద్వార వచ్చే నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రేషన్ బియ్యం తరలింపు

– నలుగురు అరెస్ట్...



(శుభ తెలంగాణ/తుకారం గేట్) సికింద్రాబాద్ లోని తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేషన్ షాప్ డీలర్ కుమారుడు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.సీఐ శంకర్ వెల్లడించిన వివరాల ప్రకారం,అడ్డగుట్టలోని రేషన్ షాప్ డీలర్ మల్లికార్జున్,తన కుమారుడు వీరసాయిలు కలిసి రేషన్ షాప్‌లో బియ్యం వద్దనుకునే కస్టమర్లకు రూ. 7 చొప్పున నగదు ఇవ్వడం ద్వారా కొనుగోలు చేస్తున్నారు.అనంతరం రూ.15 చొప్పున చందానగర్‌లోని స్వీట్ షాప్ ఓనర్ ఫణిందర్‌కు విక్రయిస్తున్నారు. ఈక్రమంలో మంగళవారం ఈస్టుమారేడుపల్లి టీచర్స్ కాలనీ నుంచి 4 క్వింటాల బియ్యాన్ని ఆటో డ్రైవర్ భక్తతుకారం సహాయంతో తరలిస్తుండగా,పోలీసులు వారిని రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు.పట్టుబడిన నలుగురిపై కేసు నమోదు చేసి,4 క్వింటాల బియ్యాన్ని మరియు ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు.

## జయశంకర్ సార్ అడుగుజాడల్లో నడవాలే-వైయస్సార్....

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు....

(ఘట్కేసర్/శుభ తెలంగాణ) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం లోని కాచవాణి సింగారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వ రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,బీజేపీ నాయకులు గొంగళ్ళ బాలేష్ లతో కలిసి పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైయస్సార్ మాట్లాడుతూ,"తొలి దశ,మలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్.ఆయన ఆశయ సాధన కోసం,తెలంగాణ అభివృద్ధి కోసం మనమందరం పాటుపడాలి"అని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి,గుండె నరేష్, అజయ్ యాదవ్,రావుల శ్రీకాంత్,పెద్ది స్నేహ,శంకర్ ముదిరాజ్,దినేష్,అశోక్ గౌడ్,గడిల వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,జగదీష్,వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆచార్య జయశంకర్ ఘన నివాళులు అర్పించిన నాయకులు...

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ పోరాటం.

(శుభ తెలంగాణ/కాప్రా) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాసవరకు పోరాడిన ప్రొఫెసర్, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుండే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సాధన కోసం జీవితాంతం బ్రహ్మచారి గానే ఉన్నారు అని. తెలంగాణకు జరిగిన అన్యాయంపై కేసీఆర్ సహా ఎంతో మందిని చైతన్యవంతం చేశారు.మేధావులను జాగృతం చేయడంలో కీలకపాత్ర పోషించారు అని కార్యనిర్వాహకులు పేర్కొన్నారు.నేడు వారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గడ్డమిది రాములు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రహీమ్,తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు రేగిళ్ల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ ఆశయాల సాధనకై కృషి చేద్దాం..

వికారాబాద్, శుభ తెలంగాణ: స్వర్గీయ జయశంకర్ సార్ కన్నకల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం.. అలాంటి మన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తూ.. జయశంకర్ సార్ ఆశయాలను నెరవేర్చేలా మనందరం కృషి చేయాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి చైర్ పర్సన్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ అధికారుల పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌ను కలిసిన వికారాబాద్ శ్రీకాంత్ నాయక్

వికారాబాద్: ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వికారాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కంటెస్టెంట్ శ్రీకాంత్ నాయక్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిఎన్ఎమ్ కోర్స్ లో చేరి అవస్థలకు గురవుతున్న భాస్కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ బాధిత విద్యార్థినీల సమస్యలు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు వివరించారు. నర్సింగ్ విద్యార్థినీలకు అండగా ఉండి వారిని ఇబ్బంది పెడుతున్న యాజమాన్యాలపై దృష్టి సారించి, న్యాయం చేయాలని ఆయనను కోరారు. ఈమేరకు బల్మూర్ వెంకట్ కు వినతి పత్రం అందజేశారు.

# మహానీయుల ఆశయాలతో ముందుకెళ్తాం

**తెలంగాణ సాధనలో ఉద్యమానికి ఊపిరిపోసిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ది**

**తెలంగాణ ప్రజా చైతన్యం కోసం పని చేసిన ఘనత గద్దర్ అన్నది**

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని , శుభ తెలంగాణ:** అట్టడుగు వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలతో ముందుకు వెళ్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన బొక్కలవాగు వంతెనపై ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఇద్దరు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ సాధనలో ఉద్యమానికి ఊపిరిపోస్తే ప్రజా యుద్ధనౌక గద్దరన్న తెలంగాణ ప్రజా చైతన్యం కోసం పని చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజా యుద్ధనౌకగా గద్దరన్న గొప్ప చరిత్రను సమాజానికి చూపించారని అన్నారు. ఆనాడు సాధారణ ఎన్నికల్లో గద్దరన్న పేరును అభిమానులను వాడుకుని ఆయన కూతురు వెన్నెలకు టికెట్ ఇచ్చి అందలం ఎక్కారని అన్నారు. ఎన్నికల కోసం సమాజాన్ని వాడుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎవరిని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఎన్నికల్లో అవకాశం ఉన్నా గద్దరన్న కూతురుకు టికెట్ ఇవ్వలేదని, రాజకీయ అవకాశానికి దూరం చేశారని అన్నారు. ఈ సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదని, కేవలం అధికారం కోసమే ఆరాటపడుతారనేది ప్రజలు గమనించాలన్నారు. ఆనాడు గద్దరన్న పేరును అవార్డులు ఇస్తామని ప్రకటన చేశారే కానీ ఇప్పటి వరకు దాని ఊసే లేదని, కనీసం విధివిధానాలు కూడా ప్రకటించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. మన ఓటును మనమే వినియోగించుకోకపోవడం మూలంగానే ఈనాటికి కాంగ్రెస్ పార్టీ అనాది ఆలోచనతోనే ముందుకు పోతాందన్నారు. మేధావులైన కోదండరాం, ఆవునూరి మురళీలాంటి వాళ్లు ఆలోచన చేయాలని, ఇంకా కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకడం మానుకోవాలన్నారు. గద్దరన్న మహనీయులలో ఒకడుగా నిలువాలని, అందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. అలాగే మంథని గద్దరన్న విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ విగ్రహ ఏర్పాటు చేయకపోతే తాను పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా నెలకొల్పుతామని ఆయన స్పష్టం చేశారు. మహనీయుల స్ఫూర్తితో సమాజాన్ని మేలుకొల్పేలా కవులు కళాకారులను సమాయాత్తం చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరేపల్లి కుమార్, గర్రెపల్లి సత్యనారాయణ, బత్తుల సత్యనారా యణ, మంతెన లక్ష్మణ్, జంజర్ల శేఖర్, మాచిడి రాజు గౌడ్, కనవేన శ్రీనివాస్ యాదవ్ , వేల్పుల గట్టయ్య,ఆసిఫ్ ఖాన్, గొబ్బూరి వంశీ, పుప్పాల తిరుపతి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేదు



**పెద్దపల్లి, శుభ తెలంగాణ :** మాజీ మంత్రి గంగుల కమలాకర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. హైదరబాద్ లో అసెంబ్లీ సీఎల్ పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక, మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కట్టింది, కూలింది కూడా వాళ్ల హాయాంలోనేనని అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కాళేశ్వరం పోయి సెల్ఫీలు దిగి ఫోటోలకు ఫోజులిచ్చి వచ్చాడని, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నిలువ చేయొద్దని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు చెప్పిన విషయం బీఆర్ఎస్ నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. లక్ష కోట్లు అడ్డంగా దోచి కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయిందని, కాంగ్రెస్ హయాంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదన్నారు. ఇష్టారాజ్యంగా ప్రజాధనాన్ని దోచిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారన్నారు. బావ, బామ్మర్ది ఢల్లీ?లో బీజేపీ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారని, శ్రీరాంసాగర్‌లో ఇప్పటికే 40టీఎంసీలు నీళ్లు వచ్చాయని, మరో 35టీఎంసీల నీళ్లు వస్తే దిగువననున్న అన్ని ప్రాజెక్టులు నిండుతాయన్నారు. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల వల్ల మరో 2, 3రోజుల్లో గోదావరికి పెద్ద ఎత్తున వరద రాబోతుందని, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వారం, పదిరోజుల్లో పూర్తిగా నిండుతుందన్నారు. గతంలో కన్నెపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లను మళ్లీ సముద్రంలోకి వదిలారని, ఇంజనీర్ల సూచనల మేరకే మా ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, మల్లన్నసాగర్ కోసం మామ, అల్లుడు కరీంనగర్ పొట్టకొట్టాం ˘న్నారు. మూడేళ్లలో కాళేశ్వరం నుంచి 90టీఎంసీల నీళ్లు ఎత్తిపోసి, మళ్లీ 40టీఎంసీలు సముద్రంలోకి వదిలారన్నారు. కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల లక్ష ఎకరాల ఆయకట్టు కూడా రాలేదని, పదేళ్ల పాటు రైతులను నమ్మించి మోసం చేశారన్నారు. గంగుల కమలాకర్ లాంటి వాళ్లు చౌకబారు మాటలు బంద్ చేయాలని, రుణమాఫీపైన బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పదేళ్ల కాలంలో ఎగ్గొట్టిన రుణమాఫీ కోసం బీఆర్ఎస్ భవన్‌లో హెల్ప్‌లైన్లు పెట్టాలని, వడ్డీతో సహా ఇప్పుడు రైతులకు రుణమాఫీ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో మాత్రమే సంపూర్ణ రుణమాఫీ జరిగిందని, రుణమాఫీ ఒక చరిత్ర అన్నారు. రుణమాఫీ వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ పుట్టిందే అబద్ధాల పైన అన్నారు. వ్యవసాయం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72వేల కోట్లను కేటాయించామని, రైతు భరోసాతో పాటు పంటల బీమా కూడా అమలు చేస్తామని, సన్న వడ్లకు రూ.500బోనస్ ఇస్తామని వివరించారు.

## రాజన్న ఆలయం నుండి 27 మంది ఉద్యోగులు బదిలీ

**వేములవాడ, శుభ తెలంగాణ :** రాజన్న ఆలయంనుంచి 27మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. రాష్ట్రంలో సీనియార్టీలో భాగంగా అదనంగా మరో ఇద్దరు ఉద్యోగులను అధికారులు బదిలీ చేసారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యక్తిగత కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సూపరిండెంట్ గోలి శ్రీనివాస్ బదిలీఅయ్యారు. వేములవాడ రాజన్న ఆలయం నుండి ఏఈవో 2, పర్యవేక్షకులు 7, సీనియర్ అసిస్టెంట్లు 8, జూనియర్ అసిస్టెంట్లు 10 మంది, డిఈ 1 తో కలిపి మొత్తం 27 మంది బదిలీఅయ్యారు. యాదగిరిగుట్ట, కొండగట్టు, కొమురవెల్లి, భద్రాచలం ఆలయాలకు వేములవాడ ఆలయ ఉద్యోగులను బదిలి చేసారు. ఉత్తర్వులు అందుకున్న మూడు రోజుల్లో సంబంధిత ఆలయాల్లో నిధుల్లో చేరాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## మద్యం మత్తులో స్నేహితుడిపై దాడి

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**మేడ్చల్, శుభ తెలంగాణ :** మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గాగిల్లాపూర్ లో మద్యం మత్తులో స్నేహితుడు పై యువకుడు బీర్ బాటిల్ తో దాడి చేసాడు. సోమవారం సాయంత్రం గాగిల్లాపూర్ లో ఓ పర్మిట్ రూమ్ లో జరుగుతున్న గొడవకు సర్ది చెప్పడానికి వెల్లిన యువకునికి తీవ్రగాయాలు అయ్యాయి. మద్యం మత్తులో మధు మరియు సాయి కి మధ్య గొడవ జరుగుతుండగా గౌస్ అనే వ్యక్తి సర్ది చెప్పడానికి వెళ్లాడు. వారి మధ్య లో ఉన్న గౌస్ కు మెడకు బీర్ బాటిల్ తగిలి మెడ చుట్టూ తెగింది. రక్తం మడుగు లో ఉన్న గౌస్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రి కి తరలించారు.. స్థానికుల సమాచారం తో సంఘటన స్థలం చేరుకొని బాధితుడు గౌస్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసుకొని నిందితులైన సాయి,మధు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గాయాలైన గౌస్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# రుణమాఫీ కాలేదా ఈ హెల్ప్ లైన్‌కు కాల్ చేయండి



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ అమలు చేస్తోంది. ఎన్నికల సమయంలో రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటికే రెండు విడతల నిధులు విడుదల చేసింది. రెండు లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15 లోగా మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పలు కారణాలతో రుణమాఫీ అందలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కాని రైతుల కోసం బీఆర్ఎస్ హెల్ప్ లైన్ ప్రారంభించింది. రైతు రుణమాఫీ అర్హత ఉన్నా చాలామంది రైతులకు రుణమాఫీ జరగలేదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రుణమాఫీ చేస్తామని చెప్పి. ఎనిమిది నెలలు గడిచినా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రుణమాఫీ జరగని రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరపున హెల్ప్లైన్ అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. 83748 52619 నంబర్కు ఫోన్ చేసి రైతులు వివరాలు చెప్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రుణాలు మాఫీ జరిగేలా చూస్తామని నిరంజన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 60 లక్షల మంది రైతులు ఉన్నారని నిరంజన్ రెడ్డి లెక్కలు చెప్పారు. ఇప్పటివరకూ 16 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతు రుణమాఫీకి మొదట రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పి తర్వాత రూ.30 వేల కోట్లకు తగ్గించారని, బడ్జెట్లో రూ.25 వేల కోట్లు మాత్రమే కేటాయించారని వివరించారు. రుణమాఫీ కోసం రైతు బంధును నిలిపివేసారని విమర్శించారు. కాంగ్రెస్ అమలు చేస్తామన్న రైతు భరోసా కోసం ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. ఇప్పటివరకూ రైతు భరోసాపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ హాయంలో కేవలం రైతుబంధు కోసమే సీజన్ కు రూ.7,500 కోట్ల నిధులు ఖర్చు పెట్టామని చెప్పారు. 2014-18 మధ్య రూ.లక్ష లోపు రుణమాఫీ చేస్తేనే రూ.16 వేల కోట్లు ఖర్చయిందన్నారు. కానీ, కాంగ్రెస్ రూ.లక్షా 50 వేల వరకు రుణమాఫీ చేశామని చెప్తున్నప్పటికీ.. కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చయిందని వివరించారు. ప్రభుత్వం నిబంధనల పేరుతో అర్హత ఉన్న అనేక మంది రైతులకు రుణమాఫీ చేయకుండా అనర్హులను చేసారని మండిపడ్డారు.

# ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి



**సిద్దిపేట, శుభ తెలంగాణ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో జయశంకర్ ఫోటోకు పూలమాల వేసి నివాళు లర్పించిన పోలీస్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, మాట్లాడుతూ. ప్రొఫెసర్ కొత్తపల్లి జయంకర్ గారు తెలంగాణ ఏర్పాటు విషయంలో అహర్నిశలు కృషి చేశారు, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడని కొనియాడారు. నేటి యువత సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని సూచించారు సార్ ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు.

## తెలంగాణ సాధన కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు జయశంకర్ సార్

**మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్**



**మంథని, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పరితపించిన మహనీయుడు, తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్ అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మంథని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంథని పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతి ముద్దుబిడ్డ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు మరువలేనివని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలకుల వల్ల అణగారిపోయి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని వారి నుండి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో మన నీళ్లు,మన నిధులు,మన ఉద్యోగాలు కావాలని, కోరుకున్న వ్యక్తులలో మొదటి వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ సార్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు తంగళ్ళపల్లి మధుకర్, వంగల తిరుమలేష్,గుండోజు ప్రవీణ్, దేవరకొండ నగేష్,కనపర్తి నరేష్. సిరికొండ నాగన్న, కందుకూరి రామ్మూర్తి, బొల్లంపల్లి లక్ష్మణ్, కొమురోజు వేణు, కోమురోజు శ్రీనివాస్, కొండపాక సత్యప్రకాష్, బోగోజు శ్రీనివాస్, కొమురోజు మారుతి, గర్రెపల్లి సత్యనారయణ. వెంకన్న. గుండోజు భాస్కర్, మూగల ప్రకాష్,రాజు, సిరికొండ శ్రీనివాస్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలి

**వరద సమస్యను పరిష్కరించిన డీఎల్పిఓ...**

**అభినందించిన గ్రామస్తులు...**



**కొత్తగూడెం, శుభ తెలంగాణ :** అధికారులు ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో నిర్వహించాలని డిఎల్పి ఓ సుధీర్ అన్నారు . మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామంలో సుమారు 6, 7 సంవత్సరాల నుండి అపరి ష్కృతంగా డ్రైనేజీ, వర్షపు నీటి సమస్య ఉన్నదని ఆయనకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. గత నెల రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తూరుబాక గ్రామంలో ప్రతి ఇంటి ముందు వరద నీరు నిలబడి ఇంట్లోకి వచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. అనంతరం వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి జెసిబి ద్వారా పెద్ద కాలవను తవ్వినీ చారు. సమస్యపై సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ అధికారులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు.

## మెట్‌పల్లి మునిసిపల్‌లో స్వచ్ఛదనం పచ్చదనం

**ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి: రాణవేణి సుజాత సత్యనారాయణ**

**మెట్‌పల్లి, శుభ తెలంగాణ :** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వము స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమా న్ని ప్రారంభించడం చాలా మంచిదని కొనియాడారు.ఇది ప్రజలు గ్రహించాలని మన ఇంటిని మనమే శుభ్రం చేసుకునే విధంగా, మన ఇంటి పరిసరాలలో ఆపరిశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించాలని, ఇంటి పరిసరాల లో ఇంటిలో చెత్తాచెదారాలు లేకుండా తొలగించి,ప్రతి ఒక్కరు వారి వారి ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని పట్టణ ప్రజలని కోరారు. స్వచ్ఛదనము కార్యక్రమంలో అందరు పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగు మలేరియా లాంటి విషపూరితమైన రోగాలు వస్తునాయని, అవి రాకుండా ఉండాలంటే దోమలు పెరగకుండా నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. దీనికి మనం స్వచ్ఛదనం పచ్చదన కార్యక్రమంలో మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పట్టణ ప్రజలకు వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, వాటిని నివారించే మార్గాన్ని చేపడుతున్నామని తెలిపారు. అన్ని గృహాల నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయమని మరియు కంపోస్ట్ ఉత్పత్తి చేయాలని, వీధులు మరియు బహిరంగ ప్రదేశంలో శుభ్రం ఉంచుకోవాలని ప్రతి ఇంటి వద్ద ఇంటింటికి మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి బదులు కాటన్ సంచులను లేదా గోనె సంచులను వాడాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రానవేణి సుజాత సత్య నారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ టి మోహన్, కౌన్సిలర్స్ భీమనాతి భవాని సత్యనారాయణ, ఓజ్జల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, డి ఈ టౌన్ ప్లాన్ ఆఫీసర్ , ఆర్ ఐ, హెల్త్ అసిస్టెంట్, మెప్మా టిఎంసి,, ఆర్ పి లు , అంగన్వాడీలు ఆశ వర్కర్లు, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో81 గొర్రెల మృతి

**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలను పరిశీలించి గొర్రెల కాపరులను పరామర్శిస్తున్న గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండల కేంద్రంలో నంగి చంద్రయ్య నంగి కొమురయ్య చెందిన గొర్రెల మందపై అర్ధరాత్రి వీధి కుక్కలు దాడి చేసి 81జీవాలను చంపాయని దీనితో గొర్రెల కాపర్లు 10 లక్షల రూపాయల నష్టపోయారని తెలిపారు సంవత్సరంలో రెండవసారి గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయని అప్పుడు 40 జీవాలు చనిపోయాయని దీనితో పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి వీరికి నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువై గొర్రెల మండల పై దాడులు చేస్తూ గొర్రెలను చంపుతున్నాయని దీనితో గొర్రెల కాపర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అంతేకాకుండా గ్రామాలలో స్వైర్య వ్యవహారం చేస్తూ జనాలపై కూడా దాడులు చేసి గాయపరుస్తున్నాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కుక్కలు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీగా బంగారం పట్టివేత

**సంగారెడ్డి, శుభ తెలంగాణ:** ముంబై నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సులో 4.8 కిలోల బంగారాన్ని సంగారెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. బంగారు నగలకు సంబంధించి సరైన ఆధారాలు లేకపోవడంతో బంగారాన్ని సీజ్ చేసారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా బ్యాగులో బంగారం బయటపడింది. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ లో బంగారం బ్యాగుతో ఉన్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించారు.

## లిఫ్ట్ మోటార్లను ఆన్ చేసిన ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ , శుభ తెలంగాణ:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను ఆన్ చేయడం వివాదంగా మారింది. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ పంపింగ్ ను అడ్డుకున్నారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్యే విజయుడు ఆగ్రహం వ్యక్తం చేసారు.



# భోజనానికి ముందు గ్లాసుడు నీళ్లు తాగారంటే..

హెూటల్ ఫుడ్‌తో పోల్చితే ఇంట్లో తయారుచేసిన ఆహారం అంత రుచిగా ఉండదు. అందుకే చాలా మంది ప్రతిరోజూ బయటి ఆహార తినడానికి ఆసక్తి చూపుతారు. ఫలితంగా జరిగిందేదో జరుగుతుంది.రోజురోజుకీ బరువు అమాంతం పెరిగిపోతుంటారు. సమతుల్య ఆహారం, సరైన శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల పరిస్థితి మరింత తీవ్రం అవుతుంది. బరువు అదుపులో ఉంచుకోవాలంటే సరైన జీవితాన్ని గడపడం చాలా అవసరం. తగినంత నీరు, మితమైన నిద్ర కూడా అవసరం. ఓ అమెరికన్ జర్నల్ ప్రచురించిన నివేదిక ప్రకారం.. శరీర కొవ్వును తగ్గించుకోవాలనుకుంటే తినడానికి ముందు నీరు తాగాలని పేర్కొంది.ఒక ప్రయోగంలో 12 వారాల పాటు భోజనానికి ముందు నీరు తాగిన వారు వేగంగా బరువు తగ్గారని తేలింది. దీనికి విరుద్ధంగా భోజనానికి ముందు నీరు త్రాగని వారు బరువు తగ్గనట్లు గుర్తించారు. ఈ అధ్యయనం ప్రకారం అల్పాహారంలో తగినంత మొత్తంలో ప్రోటీన్లు ఉండాలి. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా తినాలనే కోరిక పుట్టదు. అందుకు ఉడకబెట్టిన గుడ్లను ఉదయాన్నే తినడం మంచిది.పండ్లు, కూరగాయలు, గుడ్లు, మాంసం, ఓట్స్, క్వినోవా వంటి ఆహారాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. బరువు తగ్గడంలో కూడా సహాయపడతాయి. క్రమం తప్పకుండా ఎక్కువ ప్రోటీన్ తినడం, కార్బోహైడ్రేట్ల పరిమాణాన్ని తగ్గించడం వల్ల వేగంగా బరువు తగ్గవచ్చు. అలాగే ప్రాసెస్డ్ ప్రొటీన్ రిచ్ ఫుడ్ తినడం వెంటనే మానుకోవాలి. మితమైన ఆహారం, వ్యాయామం, నీళ్లతో పాటు బరువు తగ్గడానికి తగినంత నిద్ర చాలా ముఖ్యం. నిద్ర సరిగా పట్టకపోవడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. హార్మోన్ల అసమతుల్యత ఏర్పడవచ్చు. జీవక్రియ చెదిరిపోతే, బరువు తగ్గడం కష్టం. బరువు తగ్గాలంటే తప్పనిసరిగా వ్యాయామం చేయాలి. ఉదయాన్నే నడవడం లేదా తేలికపాటి వ్యాయామం చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే మంచి శరీరక సౌష్టవం పొందాలంటే క్రమం తప్పకుండా శారీరక వ్యాయామాలు చేయాలంటున్నారు నిపుణులు.

# కాఫీతోపాటు ఈ పదార్థాలను తినకండి



ఉదయాన్నే వేడి వేడి కాఫీ తాగితే మూడ్ ఫ్రెష్ గా ఉంటుంది. కాఫీలో ఉండే కెఫిన్ మనస్సును ఉల్లాసపరుస్తుంది. ఇంకా చురుకుగా చేస్తుంది.. అందుకే.. చాలా మంది.. తల నొప్పి ఉన్నా.. అలసటగా ఉన్నా కాఫీ తాగుతారు.. అయితే.. కొందరికి కాఫీ తాగుతూ బ్రెడ్, బిస్కెట్లు తినే అలవాటు ఉంటుంది. మరికొందరు రకరకాల స్నాక్స్ తింటారు. అయితే.. కాఫీ తాగేటప్పుడు కొన్ని రకాల ఆహార పదార్థాలు తీసుకోకూడదని పోషకాహార నిపుణులు అంటున్నారు. వీటి కలయిక వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాఫీతోపాటు ఎలాంటి పదార్థాలను తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి..వేయించిన ఆహారాలు: సాధారణంగా వేయించిన ఆహారాలు ఆరోగ్యానికి మంచిది కాదు. కాఫీ తాగుతూ వీటిని తినడం వల్ల శరీరంలో కొవ్వు స్థాయిలు పెరుగుతాయి. వేయించిన ఆహారం-కాఫీ కలయిక డైస్లిపిడెమియా ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తప్రవాహంలో కొవ్వు అసాధారణ స్థాయిలను డైస్లిపిడెమియా అంటారు. ఫ్రైడ్‌ఫుడ్స్-కాఫీ కాంబినేషన్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనిని తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అని కూడా అంటారు. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేసే హై డెన్సిటీ లిపోప్రొటీన్ అనే మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. కాఫీతో మాంసాహారం: కాఫీ తాగుతూ మాంసాహారం తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. మాంసంలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. కాఫీతో మాంసాహారం తినడం వల్ల పొట్ట ఐరన్ వంటి పోషకాలను సమర్థవంతంగా గ్రహించకుండా చేస్తుంది. శరీరంలో ఇనుము పాత్ర కీలకం. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచడం, హార్మోన్ ఉత్పత్తి, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక విధులను నిర్వహిస్తుంది. తృణధాన్యాలు: తృణధాన్యాలు అల్పాహారంగా తింటారు.. ఇది ఖనిజాలు, విటమిన్లు, పోషకాలను అందిస్తుంది. అయితే వాటిని కాఫీ తాగేటప్పుడు మాత్రం తినకూడదు. తృణధాన్యాలలో జింక్ ఉంటుంది. వీటిని కాఫీతో కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో జింక్ శోషణ తగ్గుతుంది. ఫలితంగా, జింక్ లోపం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

# ఎండు ద్రాక్షను వీళ్లు తినకూడదట!

ఎండు ద్రాక్ష ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఐరన్, ఫైబర్, ప్రొటీన్, క్యాల్షియం వంటి పోషకాలు లభిస్తాయి. బరువు తగ్గాలని ఆలోచిస్తున్నట్లయితే.. ఎక్కువ ఎండుద్రాక్షకు దూరంగా ఉంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దీనిని తింటే బరువు పెరుగుతారు. ఫ్రక్టోజ్, గ్లూకోజ్ ఎండుద్రాక్షలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి బరువును పెంచుతాయి. కాబట్టి.. దాని పరిమాణాన్ని పరిమితంగా ఉండాలని అంటున్నారు.మధుమేహంతో బాధపడేవారు ఎందు ద్రాక్ష తీసుకోవడం తగ్గించాలంటున్నారు నిపుణుల. . ఇవి గ్లైసెమిక్ ఇండెక్స్‌లో ఎక్కువగా ఉంటాయి. అలాగే, జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా వీటికి దూరంగా ఉండాలి. ద్రాక్ష జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, వాటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉంటాయి.కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా కిస్‌మిస్ తినకూడదని చెబుతున్నారు. ద్రాక్షలో ఆక్సలేట్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్లకు కారణమవుతుంది. కాబట్టి, కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే, కిస్‌మిస్ ఎక్కువగా తీసుకోవటం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యను మరింత పెంచుతుంది. ద్రాక్షలో పీచు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి జీర్ణకోశ సంబంధిత రుగ్మతలు ఉన్నవారు కిస్‌మిస్ తింటే సమస్యలు మరింత ఎక్కువగా ఎదురుకావచ్చు. అటువంటి పరిస్థితిలో, ద్రాక్ష తినడం వారి సమస్యలను పెంచుతుంది. అలాగే, గ్రేప్ అలెర్జీ బాధితులు ద్రాక్షను తినకూడదు. ఎందుకంటే ద్రాక్షలో సల్ఫైడ్ ఉంటుంది. డ్రైఫ్రూట్స్‌లో సాధారణంగా కనిపించే వాటిలో ఇది ఒకటి. దీన్ని ఎక్కువగా తినడం వల్ల అలర్జీ ఉన్నవారికి సమస్యలు వస్తాయి. అదేవిధంగా, ద్రాక్షను ఒకేసారి ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే వాటిని ఎక్కువగా తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి.



# డెంగ్యూ నుంచి కోలుకోవడానికి



వర్షాకాలంలో వాతావరణంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. అంతేకాదు వర్షాల వలన చాలా చోట్ల నీరు నిల్వ ఉంటుంది. దీంతో అనేక వైరల్ జ్వరాలతో పాటు డెంగ్యూ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం బారిన పడేవారి సంఖ్య అధికంగా ఉంటుంది. దీని నివారణకు దోమలను తరిమికొట్టడంతో పాటు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఇక డెంగ్యూ బారిన పడినట్లు అయితే జ్వరం తగ్గిన తర్వాత కూడా రోగి చాలా బలహీనంగా ఉంటాడు. కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. కనుక డెంగ్యూ జ్వరం సమయంలో కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఇలా చేయడం వలన త్వరగా కోలుకోవడానికి, శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. డెంగ్యూ బారిన పడిన వ్యక్తుల్లో ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతుంది. దీని కారణంగా శరీరంలో చాలా బలహీనత ఉంటుంది. అందువల్ల కోలుకున్న తర్వాత కూడా చాలా రోజులు బలహీనంగా శక్తిలేనట్లు ఉంటారు. కనుక డెంగ్యూ నుంచి బయట పడిన తర్వాత బలహీనత నుంచి బయట పడడానికి కొన్ని రకాల చర్యలు తీసుకోవాలి. అవి ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.డెంగ్యూ నుండి కోలుకున్న తర్వాత కూడా అలసటగా ఉంటారు. అంతేకాదు ఎముకలు, కండరాలలో నొప్పి వంటి లక్షణాలు చాలా కాలం పాటు ఉంటాయి. దీని నుండి కోలుకోవడానికి రోజువారీ ఆహారంలో పాలను చేర్చుకోండి. అంతేకాదు పెరుగు, చీజ్ మొదలైన ఇతర పాల ఉత్పత్తులు కూడా తీసుకోవాలి. ఇవి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయి. డెంగ్యూ తర్వాత రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే బలహీనమైన శరీరం ఉన్న వారు ఇతర ఫ్లూ బారిన పడే అవకాశాలు కూడా పెరుగుతాయి. అందువల్ల రోజువారీ ఆహారంలో నారింజ, కివీ, ద్రాక్ష వంటి విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లను చేర్చుకోండి. ఇవి శరీర శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. డెంగ్యూ వల్ల కలిగే బలహీనతను అధిగమించడానికి, సమతుల్య ఆహారం తీసుకోవడమే కాదు పుష్కలంగా నీరు త్రాగటం, ఆహారంలో ద్రవ పదార్థాలు, పండ్లు, కూరగాయల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ మొదలైనవి చేర్చుకోవడం చాలా ముఖ్యం.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110